
కథల పోటీలో ప్రత్యేక ప్రశంస పొందిన కథ

# అబ్సర్డ్




ఎ. శ్రీనివాస రావు



"అలా వెళ్దాం పద"

నా భుజంమీద ఎవరో చెయ్యి వేస్తూ అనడంతో ఉలిక్కిపడింది. అటువైపు చూసి అవాక్కయి పోయాను.

అతను భయంకరంగా ఉన్నాడు. నల్లటి చిక్కటి నిశీధిలాంటి నలుపు "శరీరం బలుపు మొహం మరీ ఘోరంగా ఉంది. స్ఫోటకపు మచ్చలు, మండుతున్న నిప్పు ఫిరవ్వాల్లాంటి కళ్ళు, వికృతంగా వంకర తిరిగిన ముక్కు, నల్లబారిపోయి బండబారిన మోటి పెదవులు. అస్తవ్యస్తంగా పడి ఉన్న తెల్లటి జుట్టు.

నేను తనకేసే చూస్తుండటం చూసి చిన్నగా నవ్వాడు. పళ్ళు పచ్చబారి అసహ్యంగా ఉన్నాయి. అతను ఎవరో నాకు ఓ పట్టాన గుర్తు రావటం లేదు. ఎప్పుడూ అతన్ని చూసిన గుర్తు లేదు. అలాగని ఎప్పుడూ చూడలేదని చెప్ప లేను. చూసి ఉండవొచ్చు, మరచిపోయి ఉండ వొచ్చు. మరుపు మానవనైజం.

"ఆకలి దంచేస్తోంది. టిఫిన్ చేద్దాం, పద"

మొందుసారి గమనించలేదు. గొంతు ధ్వని కూడా కర్ణకఠోరంగా, ఘోరంగా , గురగుర మంటూ బుసకొడుతున్నట్లుంది.

మాట్లాడకుండా రోడ్ని క్రాస్ చెయ్యడానికి కొద్దిగా టైమ్ పట్టింది. సైకిళ్ళు, రిక్షాలు, మోపెడ్‌లు, ఆటోలు, స్కూటర్లు, బైకులు, కార్లు, జీప్‌లు, బస్‌లు... ఎవడికీ రోడ్ సెన్స్ లేదు. ట్రాఫిక్ రూల్స్ ఫాలో అయ్యేవాడే లేడు. రోడ్‌కి అటువైపు వెళ్ళేసరికి ఓ ఆటో మమ్మల్ని రాసుకుంటున్నట్లుగా దూసుకుపోయింది.

ఆ ఆటోలో ఎవరో ఒకామె పళ్ళు బిగపట్టి నవ్వుతోంది. అతను ఎవడో కోపంగా ఏదో అంటున్నాడు. "భర్త అనే వాడెప్పుడూ భార్య అంచనాలకి బెత్తెడు క్రిందే ఉంటాడు.... స్వతాహా వెర్రివెధవ అవడం వేరు. భార్య చేతిల్లో వెర్రి వెధవగా మారడం వేరు...."

అతను నాకేసయినా చూడకుండా తనలో తను మాట్లాడుకుంటున్నట్లు అన్నాడు. హోటల్లోకెళ్ళి ఇద్దరమూ ఓ టేబుల్ దగ్గర కూర్చున్నాం. సర్వర్ వచ్చాడు. అక్కడ ఊతప్పా బాగుంటుంది.

"రెండు ఊతప్పా" చెప్పాను.

సర్వర్ నాకేసి కొద్దిగా ఆశ్చర్యంగా చూసి, "ఎన్నిసార్?" అన్నాడు. నాకు వాడెందుకు ఆశ్చర్యపడ్డాడో అర్థం కాలేదు. ఇద్దరం వచ్చి 'రెండు' చెప్పడంలో ఆశ్చర్యమేముంది, పది మంది వచ్చి 'ఒకటి' చెపితే ఆశ్చర్యపోవాలి కాని.

"రెండు" విసుగ్గా అన్నాను"

హోటల్లో గాలి ఆడటం లేదు. ఇరుగ్గా ఉంది. ఇరుకు వాతావరణంలో ఇరుక్కున్న ఇరుకు మనసులున్న ఇరుకు మనుష్యులతో నిండి ఉంది. చేతిలో ఉన్న మేగ్‌జైన్‌తో గాలికోసం విసురుకోసాగాను.

"అందులో నీ కథ పడిందా?"

అతను అడిగాడు. నాకు సిగ్గేసింది. అలా అడిగించుకోవడానికే, మేగ్‌జైన్‌ని అతను చూసేలా చేశానని అతను కనిపెట్టేసినట్లున్నాడు.

"నువ్వు తీరని నీ పేషన్ (Passion) ని, అందని సెక్స్ అనుభవాలని కథలుగా మార్చి మనస్సుతో మస్టర్బేట్ చెయ్యటం మానేసి, పెళ్ళి చేసేసుకుంటే బాగుంటుందేమో ఎప్పుడయినా ఆలోచించావా?"

ఛళ్ళున కొరడాతో చరచినట్లయింది. ఎవడు వీడు, నా గురించి అన్నీ తెలుసుకున్నట్లుగా అతి చొరవగా మాట్లాడేస్తున్నాడు.

"అటు చూడు.... పట్టు చీర కట్టుకుని వంచిన తల ఎత్తకుండా గుడిలోకి వెళ్తోందే... అది నాకు తెలును. పెద్ద కేస్. మొగుడ్ని అలా ఆఫీస్‌కి పంపి, ఇలా ఫ్రెండ్స్‌తో మంచమెక్కేస్తుంది. కానయితే 'మహాపతివ్రత' ఫోజు..."

ఇదంతా నాకెందుకు చెపుతున్నాడు. ఎవరు ఎలా పోతే నాకేం?

"అందరూ అలా అనుకుంటే గొడవే ఉండదు. నీకు సంఘంలో పనిలేక పోయినా, సంఘం నిన్ను వదిలిపెట్టదురా..."

నేను ఆ మాటలకి బోర్ ఫీల్ అయి, అనీజీగా అటూ, ఇటూ చూశాను. తెలుసున్న మొహం కోసం. ఎవరూ లేరు. మాకు కొద్ది దూరంలో వంటరిగా కూర్చుని, ఏదో ఇంగ్లీషు నవల చదువుకుంటున్న వ్యక్తిని ఎక్కడో చూసినట్లనిపించింది. ఎక్కడ చూశాను. వేగంగా ఆలోచించసాగాను. చప్పున గుర్తొచ్చింది. అతను రచయిత 'జి.వి. సూర్య భాస్కర శ్రీనాధమూర్తి' అతను రాసిన చాలా నవల్స్ నేనూ చదివాను. ప్రతి నవల చివరి పేజీమీద రంగు రంగుల్లో వెరైటీ స్టిల్స్‌తో అతని ఫోటో ఉంటుంది. ఫోటోలో ఎంతో బాగుంటాడు. కానయితే,... ఎంతయినా జీవితం కన్నా, ఫోటోస్ బాగుంటాయి.

"ఇంగ్లీషు నవల్స్ చదవలేని నీలాంటి వాళ్ళకి, చెత్త పేరుకుపోయిన బేవార్సు మెదళ్ళకి మేత వేస్తాడు వీడు! ప్రొఫెషనల్ రైటర్... ఇప్పటికిప్పుడు ఫార్టీ పెర్సంట్ సెక్స్, థర్టీ పెర్సంట్ క్రైమ్, ఫైవ్ పెర్సంట్ సెంటిమెంట్, ఫైవ్ డర్టీజోక్స్, మరో ఫైవ్ ఆర్ద్రత, ఇంకో ఫైవ్ భావుకత్వం... ఇలా మిక్స్ చేసి నవల రాసి పారెయ్యగలడు...."

ఎవరి దగ్గరయితే పాఠకులు ఆటోగ్రాఫ్‌లు తీసుకుంటారో, ఎవర్ని ఫోటో పంపమంటూ వారానికి వందమంది లెటర్స్ రాస్తారో... అతన్ని 'వీడు' అంటాడేంటి?

"అటు చూడు.. ఎవరో అమ్మాయి నీకేసే దొంగచూపులు చూస్తోంది..."

నేను ఆత్రంగా చూశాను. పద్దెనిమిదేళ్ళు ఉంటాయి. విచ్చుకుంటున్న పుష్పం లాగుంది. పర్లేదు. ట్రైచెయ్యొచ్చు ట్రై చెయ్యాలేంటి? చూస్తే చాలు.చూపుల తూటాలు... మన అందమే మనకి క్వాలిఫికేషన్...

"బాహ్య సౌందర్యాలకేముంది కానీ... ఈ అమ్మాయిలని చూస్తే భలే నవ్వొస్తుంది. ఎవరో ఒకరు తమని లవ్ చేస్తున్నారనే భావాన్ని గాఢంగా ప్రేమిస్తారు. వెళ్తే పెళ్ళి అనే లాస్ట్ పాయింట్ వరకూ వెళ్తారు. లేపోతే? ఉందిగా మన ఆదర్శ నారీమణి ద్రౌపదిగాథ. అదే ఆదర్శం. ద్రౌపది పుట్టిన ఈ దేశంలో ఎబార్షనూ చట్టబద్ధమే..."

వినడం మానేసి లోపలికి వస్తున్న ఆమెకేసి కళ్ళు అప్పగించి చూడసాగాను. సెక్సో ఎజన్ లాంటి శక్తి ఏదో ఆమెలో ఉన్నట్టుంది. వర్ణించాలంటే పేజీలు చాలవు. ఉన్న మాటలు సరిపోవు. భాషని పునర్నిర్మించాలి.

"వాళ్ళింటి ప్రక్కన ఓ రూమ్ తీసుకుని.. మెల్ల మెల్లగా.. ఎప్రోచ్ అయి... ఓ వర్షం కురుస్తున్న రాత్రి... కసాబిసా కిస్సేస్తూ ఫ్లాట్ చేసి.... ఊహాలకి రెక్కలే కాని, వాస్తవాలు అక్కర్లేదు.

నా మనస్సులో దొర్లిన ఆలోచనల దొంతర్లని వీడు ఎలా చదవగలిగాడు. ఇంతకీ వీడు ఎవడో గుర్తు రావటం లేదేంటి. మన మెమరీ పవర్ డవున్ అయినట్లుంది. ఎవడివిరా అని అడిగేస్తే పోదూ! గుర్తు రాకుండానే హోటల్‌కి వచ్చావా అంటాడేమో...

బయటరోడ్ మీద ఉన్నట్టుండి ట్రాఫిక్ ఆగిపోయింది. జనం అంతా ఓ వైపుకి పరుగు తీస్తున్నారు. ఏదో యాక్సిడెంట్ అయినట్లుంది. వాడు పరుగు పరుగున అటువైపు పరిగెత్తాడు. నేను అనుసరించాను.

కుటుంబరావు. వెంకట్రావు, సుబ్బారెడ్డి, అప్పల్నాయుడు, అప్పారావు... ఆ వ్యక్తి వీళ్ళలో ఎవడో అయ్యి ఉండొచ్చు. రోడ్ దాటుతుండగా లారీ వచ్చి గుద్దేసింది. పైకి ఎగిరి పేవ్‌మెంట్ మీద పడి, కిక్కురుమనకుండా చచ్చాడు. కణత దగ్గర్నుంచి ఇంకా రక్తం వస్తోంది. జనం అంతా చోద్యం చూస్తున్నారు. వాక్కుందుకు కావల్సినంత స్వేచ్ఛ వుంది మన దేశంలో.

"పాపం!.... ఇతనిమీద ఎంత మంది ఆధారపడి ఉన్నారో? వాళ్ళంతా...."

చెదరిన జుట్టుతో, నలిగిన బట్టలతో ప్రపంచంలోని దీనత్వాన్ని, ఆక్రోశాన్ని, శోకాన్ని ప్రతిబింబిస్తూ హృదయ విదారకంగా రోదిస్తున్న ఓ స్త్రీ మూర్తి రూపు స్పష్టాస్పష్టంగా కనిపించింది. ప్రక్కనే జరిగిందేమిటో అర్థం కాకపోయినా, చావు అంటే ఏమిటో తెలియక పోయినా తండ్రికి ఏదో అయిందని ఏడుస్తున్న తల్లిని చూసి ఏడిచే ఓ పాప, ఓ బాబు..... వీళ్ళారేపటి భారత పౌరులే!

"మానవత్వం చచ్చిపోతోంది, చూడు..."

శవాన్ని సినిమా చూస్తున్నంత తాదా



## పెళ్ళి అయితే బాధ

పెళ్ళి అయితే ఒక బాధ కాకపోతే ఒక బాధ. విజమే కాబోలు. అందుకే మన యువ కథానాయకుడు సైఫ్‌అలి పెళ్ళి చేసుకుని మరీ బాధపడుతున్నాడు.

ఎలా అని ఆశ్చర్యపోతున్నారా?

సైఫ్ బార్య అమృత భర్తని క్షణం సేపు కూడ తన కళ్ళముందు నుంచి దూరం కానివ్వదట. షూటింగ్‌లో ఆలస్యం అయితే సెట్‌కి ఫోన్ చేసి భర్తని అడుగుతుందట. ఒక్కోసారి సెట్‌కి కూడా నేరుగా వచ్చేసి భర్తని తీసుకుని వెళుతుందట. భర్తని ఫోటోలు తీస్తుంటే తన ఏక్షన్స్ ఇలా ఇవ్వు అలా ఇవ్వు అని చెపుతుందట.

పాపం సైఫ్‌అలి!



రవీనా టాండన్ హిందీ చిత్ర రంగంలో నిలవలేకపోయింది. ఆమె నటించిన చిత్రాలన్నీ ఫ్లాప్ అవుతుంటే హిందీ చిత్రరంగం వదిలి తెలుగు చిత్ర రంగంవైపు తన దృష్టిని సారించింది. ఇంతకు ముందు దివ్యభారతి, నగ్మ, రతి అగ్నిహోత్రి వగైరా హీరోయిన్లు తెలుగులో పేరు తెచ్చుకుని హిందీ చిత్రాల్లో సూపర్ హీరోయిన్లుగా చెలామణి అయ్యారు. ఇపుడు రవీనా టాండన్ కూడా ఇదే విధంగా ఆలోచిస్తుంది కాబోలు. అందుకే హిందీ పరిశ్రమ వదిలి తెలుగు పరిశ్రమ వైపు వచ్చింది.

తెలుగు చిత్రాల్లో తన నటనా చాతుర్యాన్ని ఎంతగా చూపెడుతుందో చూడాలి మరి.

## రవీన తెలుగు సినిమా ప్రవేశం

త్మంగా చూస్తున్న ఓ డొబ్బు మనిషి జేబులోంచి అవలీలగా పర్స్ కొట్టేస్తున్నాడు ఓ కుర్రాడు. మహా ఉంటే వాడికి పదహారేళ్ళుంటాయి. చోర విద్యలోని కళలని, నేర్పులని అవపోసన పట్టినట్లున్నాడు. ఈ చోర భారతంలో ఉండాల్సిన వాడు. ప్రతీ వాడూ దొంగే, దొరికే వరకూ దొరే!

మేం నిశ్శబ్దంగా అక్కడ్నుంచి వచ్చేసి రోడ్‌మీద నడవసాగాం.

మా ముందుగా... ఓ పదిమంది కుర్రాళ్ళు పోతున్నారు. జీన్స్‌వేశారు. ఇంగ్లీషు భాషలోని ఏవేవో పదాలున్న బనీన్స్. జర్కిన్స్.. బాబులు జనాల్ని దోచేస్తుంటే, వీళ్ళు దోచుకున్న దానిని దాచుకోకుండా జలసాగా తిరుగుతూ ఖర్చు పెడుతున్నట్టున్నారు. ఆశ్చర్యం! వీళ్ళు నడిచి పోతున్నారేంటి? కార్లు ఏమయ్యాయి? బైక్స్ ఉన్నట్టుండి ఈ ప్రపంచంలోంచి మాయమై పోయాయా?

"అలాంటి అనర్థాలు ఏం జరగలేదు... ముందు, ఓ అమ్మాయి పోతోంది. దాని వెనుక పడ్డారు. కోతి చేష్టలు చేసుకుంటూ. కోతిలోంచి మనిషి వచ్చేడో రాలేదో కానీ మళ్ళీ కోతుల్లోకి మాత్రం పోతున్నాడు."

ఆ అమ్మాయి పరిస్థితి తలుచుకుంటే జాలి వేసింది. అదే పరిస్థితిలో తమ అక్కో, చెల్లో, తల్లో ఉంటే గాని వీళ్ళకి తెలిసిరాదు!

"ఏంటి? తెల్సేది! వంకాయ!... వీళ్ళ ఆడవాళ్ళు కార్లలోంచి కాలు బయట పెడతారనుకోవడం నీ చవటాయతనం."

వాడిమీద, చొప్పొద్దూ, నాకు చాలా కోపం వచ్చింది. నన్ను చవట అంటాడా? ఏమనుకుంటున్నాడు నా గురించి? వీడి కూడా తిరుగుతున్నానని వీడికి లోకువ అయిపోయానా? నా ఆలోచనల్ని బ్రేక్ చేస్తూ... తెల్లగా ముత్యంలా మెరిసిపోతున్న మారుతి థవుజెండ్‌లో పోతున్న వాడు... నా క్లాస్‌మేట్. నేను గవర్నమెంట్ ఆఫీస్‌లో ఎల్డీసీగా జాయిన్ అయిన రోజే, వాడు ఓ ప్రైవేటు కంపెనీలో అకౌంట్ అసిస్టెంట్‌గా జాయిన్ అయ్యాడు. అయిదేళ్ళయినా నేను ఎక్కడ వేసిన గొంగళిలాగ ఇలానే ఉన్నాను. వాడు ఆ కంపెనీ జి.ఎమ్. అయ్యాడు. ఎలా అయ్యాడు?

"సమస్యలన్నింటికీ ఒకటే పరిష్కారం. వ్యక్తిత్వం చంపుకోవడం! వీడి పెళ్ళాం వారానికి రెండుసార్లు- కేవలం రెండుసార్లే- ఆ కంపెనీ ఎమ్.డి.తో కలిసి ఫైవ్‌స్టార్ హోటల్‌కి వెళ్తుంది..."

ఛీ! అలాంటి బ్రతుకు బ్రతికే కన్నా చావడం నయం కదూ!

"కాదు! జీవితం ఓ ప్రవాహం. ఎవడికి వచ్చినట్టు వాడు ఈత కొడుతూ పోవల్సిందే!... పెళ్ళాన్ని తారుస్తున్నానని వీడు ఎప్పుడూ బాధపడడు. దీనికి 'నాగరికత' ముసుగేసుకోవచ్చు. ప్రొగ్రెసివ్ అవుట్ లుక్ అనొచ్చు. బ్రాడ్‌మైండెడ్ పర్సనాలిటీ అనిపించుకోవచ్చు. అయినా ఎవరో ఏదో అనుకుంటారనుకునే స్థాయిని వాడు దాటి పోయాడు. మధ్య తరగతి వాడికే ఇలాంటివన్నీను..."

వీడిని ఎక్కడ చూసి ఉంటాను? అయినా, నాకేమవుతోంది? వీడు ఏం మాట్లాడినా ఎదురు చెప్పలేక పోతున్నానేమిటి? వీడు నన్ను వశపరుచుకున్నాడా? ఎలా? తాంత్రిక విద్యలతోనా? మంత్రాలతోనా? హిప్నాటిక్ సజెషన్స్ తోనా? చూపులుతోనా? అబ్బ! ఆ చూపులు అంత అసహ్యంగా ఉన్నాయేంటి? అసలు వాడే వికారంగా ఉన్నాడు. నా అంత అందమైన వాడు, 'కలల కుచ్చుటోపీ' ధరించిన వాడు వీడితో కలిసి పోవడమేమిటి?

"అటు చూడు..."

ఆ దృశ్యం చూడగానే అంతకుముందు తిన్న ఊతప్పా బయటకొస్తున్నంతగా కడుపులో తిప్పింది.

వాడో దీనుడు. హీనుడు. పతితుడు, భ్రష్టుడు, సంఘంచేత బహిష్కృతుడు. సంఘం మీద లేచిన వికారమైన కురుపునుంచి కారుతున్న రసి, దీన హీన ముష్టి భారతంలోని ముష్టివాడు. రెండు కాళ్ళు లేవు. వళ్ళంతా కుష్టు. ఎర్రటి కురుపులుతో వళ్ళంతా జేగురు రంగులో ఉంది. ఆ కురుపులనుంచి తెల్లటి రసి కారుతోంది. వాటి చుట్టూ ఈగలు ముసురుకుంటున్నాయి. వాడు వాటిని తోలుకునే ప్రయత్నం ఏమీ చెయ్యటం లేదు. చేతులతో రోడ్ మీద వెళ్తున్న వాళ్ళ కాళ్ళని పట్టుకునే ప్రయత్నం చేస్తూ, అడుక్కుంటున్నాడు. ఎందుకు? ఆకలి!

"ఇది అనుభవైక వేద్యం. అనుభవించే వాళ్ళకి చెప్పనక్కర్లేదు, అనుభవించని వాళ్ళకి ఎంత చెప్పినా అర్థం కాదు!"

నడుస్తున్నాం. రోడ్‌మీద మైకులోంచి పాట వస్తోంది.

"పుచ్చుకుంటాలే పూతరేకు" అని మగాడు అంటుంటే, "పిచ్చుకుంటాలే వీడిపోకు" అని ఆమె బదులిస్తోంది. ఏమిటి ఆ మాటలకి అర్థం? దీన్నే మంటారు?

"బూతు మాత్రం కాదు! నా సినిమాలు కుటుంబ సమేతంగా చూసే విధంగా ఉంటాయని ప్రతి హీరో, హీరోయిన్, డైరెక్టర్ స్టేట్‌మెంట్లిస్తారు. ఎవడికి వాడు పత్తిత్తు! అందరూ కలిస్తే... వర్షంలో తడుస్తూ హీరోయిన్ పడుకుని ఉంటే, హీరోగారు ఓ సైకిల్ని ఆమె గుండెల వరకూ వచ్చేలా పెట్టి తొక్కు తుంటాడు. దీనికన్నా బి.ఎఫ్.లు ఎంతనయం! భోగిని యోగిని చేస్తుంది ఆ నగ్నత్వం! ముక్కు మూసుకుని తపస్సు చేసుకునే మునుల చేతే బ్రేక్‌డాన్స్ చేయిస్తాయి నేటి తెలుగు సినిమాలు..."

దూరంగా ఏదో రాజకీయ గుంపు పోతోంది.

"బ్లాక్‌లో టిక్కెట్లు అమ్మేవాడు వీడు పూర్వంలో. రోడ్ సైడ్ గూండాయిజం చేశాడు గతంలో. ఖూనీలు చేశాడు. ఇప్పుడు వీడు ఎమ్.ఎల్.ఏ.."

హఠాత్తుగా మా మధ్యలోకి వచ్చి పడ్డాడు ఒకతను. పోలీస్ డ్రెస్‌లో ఉన్నాడు. వాడిని కొడుతూ వచ్చాడు ఓ యువకుడు.

"రాంగ్‌సైడ్‌లో వెళ్తున్నావన్నందుకు కొడుతున్నాడు. మామూలు మనిషి పోలీస్ అన్న పదం వినగానే వణికిపోతున్నాడు. పోలీసులు

డబ్బున్న వాడంటే హడలి చస్తున్నారు.."

నడుస్తూ నడుస్తూ పారిశ్రామిక వాడలోకి ప్రవేశించాం. దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. శుభం! స్వచ్ఛమైన గాలి, నీరు కరువై పోతున్నాయి. మంచిది! జనం రోగాలతో చస్తారు. మరీ మంచిది! సైరన్లకూత విని పించింది. కార్మికులు జిడ్డుకారే మొహాలతో నెత్తిన వంద టన్నుల బరువుపెట్టినంత స్తబ్దంగా, నిస్తేజంగా, ఏడుస్తున్నట్లుగా- ఈసురోమని- బయటకొస్తున్నారు.

"ఈ దేశమే గతి బాగుపడునోయ్, గురజాడా!"

ఫాక్టరీల ప్రక్కనే కల్లుపాక! అమోఘమైన ప్లానింగ్! మత్తులో నిద్రోడంలో ఉన్న ఆనం దం మరి ఎందులోనూ లేదు. నిద్దట్లో చక్కటి కలలూ రావచ్చు. ఎంచక్కా అమెరికాకి ప్రెసి డెంట్ అయినా అయిపోవచ్చు. నీ కలల రాజువి నువ్వే!

"చీకటి పడితే కలల శరత్తులు!
తెల్లవారితే కలతల కత్తులు!"

నాకు భయం వేసింది. నడుచుకుంటూ, నడుచుకుంటూ నిర్జన ప్రదేశంలోకి వచ్చాం. ఎక్కడా ఎవరూ ఉన్న అలికిడి లేదు. నిశ్శబ్దం భయంకరంగా ఉంటుంది. భూతంకన్నా, దెయ్యంకన్నా, శ్మశానం కన్నా అన్నింటికన్నా భయంకరంగా ఉంటుంది. చుట్టూ చీకట్లు అలుముకుంటున్నాయి. చీకటి నిశ్శబ్దం కన్నా భయంకరంగా ఉంటుంది.

ఆ భయంకర వాతావరణంలో- భయంక రంగా ఉన్న వాడు- భీభత్సమైన కంఠంతో-

"వాడు దొంగ నోట్లు అచ్చువేస్తాడు. అది కోడల్ని అంటించేస్తుంది. వీడు అమ్మాయిల్ని అరబ్బు షేక్‌లకి తార్చుతాడు. ఇది ప్రియుడి కోసం మొగుడ్ని చంపేసింది. వాడు శాడిస్ట్... అది లెస్బియన్. వాడు రేపిస్ట్. ఇది ప్రాస్టి ట్యూట్..."

నాకు వెన్నులో వణుకు పుడుతోంది. ఇదంతా నాకెందుకు చెపుతున్నట్లు? నన్ను ఇక్కడికెందుకు తెచ్చినట్లు? అసలు ఎవడు వీడు?

"నేనా?" వాడు నవ్వాడు. డబ్బాలో గులక రాళ్ళు వేసి గిలకరించినట్లుగా.

"గుర్తు పట్టలేదా?"

నాకు చమట్లు పట్టాయి. ఊపిరి అందనంత ఆయాసంగా ఉంది.

"నేను- నువ్వే!"

ప్రక్కనున్న కొండరాళ్ళు పగలబడి నవ్వా యి. చెట్లు వికృతంగా ఊగాయి.

కుత్సితంగా, కుళ్ళు ఆలోచనలతో, వికార మైన భావాలతో, అసహ్యమైన ఆకారంతో ఉన్న వాడు...

నేను అద్దాన్ని నేలకేసి కొట్టాను. పగిలి, వేయి ముక్కలైంది. నా ఆలోచనల్లా!

# కాలేజీ తమాషాలు

నిర్వహణ: **యన్.రాంచందర్‌రావు**

## నేను కాలేజీలో చదివేరోజుల్లో...

మా కాలేజీలో లంచ్ అవర్‌లో ఏదో ఒక కవిత బ్లాక్‌బోర్డుపై ప్రత్యక్షమయ్యేది. ఎవరు రాసిందీ తెలిసేది కాదు. ప్రతీరోజు ఏదో ఒక విషయంపై కవిత రాసేవారు. అవి హాస్యంతో కూడుకొని ఉండేవి.



మా క్లాసులో 'ఫణిచంద్ర' అనే అమ్మాయి ఉండేది. యమా రఫ్‌గా ఉండేది. మిడ్డీలపై వేసే షర్టులు ముందు ముడివేసేది అశ్వనీ నాచప్పలా. ఆ అమ్మాయి మీద ఇలా రాశారు.

"డియర్ ఫణి
నువ్వే నా హృదయరాణి
నీతోనే నా ప్రేమ బోణి
ఏమంటావ్ ఇంద్రనీల మణీ!"

ఆ అమ్మాయి మాలో ఎక్కువగా అల్లరిచేసే 'హరి' రాసాడు అనుకొని-

"ఒరే హరి
తప్పదు మా అన్నయ్య గురి
వస్తాడు సరాసరి
వేస్తాడు నీకు ఉరి
జాగ్రత్త మరి!" అని రాసింది.

అది చదివి క్లాసంతా నవ్వులతో నిండిపో యింది. కాని అది రాసింది 'హరి' కాదని తెలియ డము ఆ అమ్మాయి అపాలజీ చెప్పడం ఆ తర్వాత వాళ్ళిద్దరూ లవ్‌లో పడటం అదంతా వేరే విషయం.


-కొట్నూర్ వెంకటరెడ్డి
ఈస్ట్ విప్పర్రు,
పశ్చిమగోదావరి జిల్లా

## ఇంటర్‌లో...

నేను ఇంటర్ సెకండ్ ఇయర్‌లో ఉండగా క్రిష్ణ అనే అల్లరి అబ్బాయి ఉండేవాడు. వాడు ఫస్ట్ ఇయర్‌లో ఉండే "వల్లి" అనే అందమైన అమ్మా యిని ప్రేమించేవాడు. ఒకరోజు వాడు—

"ఓ వల్లీ! నువ్వే నా మల్లి
ఒప్పుకుంటే నీ తల్లి
చేసుకుంటాను నిన్ను పెళ్ళి"

అని వ్రాసి వల్లి-చేతిలో పెట్టి వచ్చాడు. మరు నాడు వల్లి క్రిష్ణ-చేతిలో ఒక కాగితం ఉంచింది.



"ఒరేయ్ బల్లీ!
నీ మొహమే సిల్లీ!
మా అన్న వస్తాడు మళ్ళీ!
చేస్తాడు నీకు పెళ్ళి!
పెడతాడు నీకు చిల్లి!
నీవు అవుతావు పల్లి!
ఏడుస్తావు నువ్వు కుళ్ళి కుళ్ళి!"

ఈ విషయం తలుచుకున్నప్పుడల్లా నాకు విపరీతంగా నవ్వు వస్తుంది.

— టి.పవన్‌కుమార్, కొండగట్టు.